
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 13 మే 2025

# ఆర్డిటి ను కాపాడుకుందాం..

## కూడేరు లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు - ర్యాలీ

- నిరుపేదల కు సహాయం చేయాలని 1961 లో మహారాష్ట్రకు వచ్చిన ఫాదర్ ఫెర్రర్
- ఆర్డిటి సహాయం వద్దంటూ 1961 లో ఫాదర్ ను స్పెయిన్ కు తిరిగి పంపిన మహారాష్ట్ర ప్రభుత్వం
- నాడు ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డితో చర్చలు జరిపిన ఫెర్రర్
- అనంత జిల్లాకు కు ఆర్డిటి సాయం అవసరమని చెప్పిన కాసు బ్రహ్మానంద రెడ్డి
- తుది సరిగా కళ్యాణదుర్గం కు సహాయ సహకార అందించిన ఆర్డిటి
- నేడు కేంద్ర దర్యాప్తుతో అనంత లో ఆర్డిటి సేవలు కు బ్రేక్
- ఆర్డిటి సేవలను కొనసాగించాలంటూ మహిళలకు పెద్ద ఎత్తున ర్యాలీ




కూడేరు, మే 12 (అనంత ప్రభ)
కేంద్ర ప్రభుత్వం భారత్ లో ఆర్డిటి సంస్థను యెక్క ఖాతాలను దర్యాప్తు చేయాలంటూ ఎఫ్ సి ఆర్ ఏ ను ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులరేషన్ యాక్ట్ ను రెగ్యులర్ చేయాలంటూ కేంద్రం ఆంక్షలతో నేడు అనంతలో ఆర్ డి టి సంస్థ సేవల కు బ్రేక్ పడింది, దాంతో సహాయం పొందిన లబ్ధిదారులు అన్నీ రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా సోమవారం రోజున కూడేరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన నివాళులర్పించిన అనంతరం వైయస్సార్ సర్కిల్ కు చేరుకుని మనవహరంగా ఏర్పడి ఆర్డిటి సంస్థల సేవలను కొనసాగించాలంటూ మహిళల పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించగా ర్యాలీకి మద్దతుగా స్థానిక సర్పంచ్ మీనుగా లలితమ్మ ,మండల ఎంపీపీ నారాయణరెడ్డి, విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు స్వచ్ఛందంగా అన్ని




రాజకీయ పార్టీలు ర్యాలీకి పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు. మొదటిసారిగా స్పెయిన్ దేశస్తుడైన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ భారత్ లో పర్యటించి భారత్ లో నిరుపేదలైన బడుగు బలహీన వర్గాల వెనుకబడిన ప్రాంతం గుర్తించి వారికి ఆర్డిటి సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందించాలని నిత్యం కరువు కోరల్లో చిక్కుకొని ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలను ఆర్ డి డి సంస్థ ద్వారా ఆదుకోవాలని 1961 మహారాష్ట్ర ప్రభుత్వ తో ఫాదర్ విన్సెంట్ చర్చలు జరపగా ఆర్డిటి సహా-యం మాకు అవసరం లేదని మహారాష్ట్ర ప్రభుత్వం తేల్చి చెప్పడంతో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్వదేశానికి వెనుతిరి గారు దాంతో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ తో చర్చలు జరిపి మీ ఆర్డిటి సంస్థ సహాయ సహకారాలు మాకు అవసరమని కరువు జిల్లా గా ఉన్న అనంతపురం జిల్లా కు ఆర్ డి టి సహాయ సహకారం ఎంతో అవసరమని చెప్పడంతో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాలోని మొట్టమొదటిగా 1961 లో కళ్యాణదుర్గం నుండి ఆర్డిటి సేవలను ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు జల్లిపల్లి మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఆర్డిటి సంస్థ సేవలు నిరుపేదలకు ఒక వరం లాంటిదని ఎంతోమంది నిరుపేదలకు విద్యా, వైద్యం, వ్యవసాయం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లును కట్టించి , మహిళా సంఘాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి ఆర్డిటి సంస్థ ద్వారా మహిళల యొుక్క జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని ఇలా ఎన్నో రకాలుగా నిరుపేదలను ఆదుకుంటున్నటువంటి ఆర్డిటి సంస్థ సేవలను కేంద్రం కట్టడి చేయడం సమంజసం కాదని ఈ జిల్లాలో ఆర్డిటి సంస్థను కాపాడుకోవాలని రక్షించుకోవాలని సోమవారం రోజున స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున మహిళలతో తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ జిల్లాలో ఆర్ డి టి సంస్థ ద్వారా నిరుపేదల ను ఆదుకోవడం కోసం ఒక సంవత్సరానికి 500 కోట్లకు పైగా నిరుపేదలకు సహాయం అందిస్తుందని అలాంటి ఆర్డిటి సంస్థను స్వచ్ఛందంగా రాజకీయ పార్టీల కచ్చితంగా పోరాడి కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని డిప్యూటీ తాసిల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ కు వినత పత్రాన్ని అందించి కేంద్రానికి నివేదించేలా చొరవ చూపాలని డిప్యూటీ తాసిల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్ ను కోరారు



## వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

రాప్తాడు, మే 12 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం లొ ఉప్పర్లపల్లి గ్రామంలో ఈరోజు మన భారతీదేశం లొ పురాతన తెలీగింటి సంప్రదాయం లను పల్లె సీమ ఆచారాలను వాటి గొప్ప తనం.సంప్రదాయం లకు నిలువెత్తున ఆచరణలో పెట్టిన మన పరిటాల శ్రీరామ్ గ్రామీణ ప్రాంతాల్లో కనిపించే సాంప్రదాయ పోటీలు.. ఇటీవల తగ్గిపోతున్నాయని మన సంస్కృతిని తెలిపే విధంగా ఇలాంటి పోటీలు జరగాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. అనంతపురం సమీపంలోని ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ పాలవేరు వీరనాగమ్మ ఉత్సవాల్లో శ్రీరామ్ పాల్గొన్నారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎద్దుల పోటీలను శ్రీరామ్ ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి ఎద్దుల జతలు తరలివచ్చాయి. ఈ పోటీలను వీక్షించేందుకు పెద్ద ఎత్తున జనం తరలి రావడంతో సందడి వాతావరణం కనిపించింది. ఉత్సాహంగా పరుగులు తీస్తున్న ఎద్దులను చూసి యువత ఈలలు, కేకలు వేస్తూ కనిపించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో ఏ పండుగ జరిగినా సాంప్రదాయ పోటీలు గ్రామాల్లో కనిపించేవని. కానీ ఇటీవల అలాంటివన్నీ అంతరించిపోతున్నాయన్నారు. వ్యవసాయంలో సాంకేతికత అవసరమైనప్పటికీ ఎద్దులు, ఆవుల ప్రాముఖ్యత కూడా అంతే ఉందని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. ఎద్దుల పోటీలను నిర్వహించడం ద్వారా వాటి ప్రాముఖ్యత కూడా తెలియజేసినట్టవుతుందన్నారు. ఈ పోటీలను నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డిని పరిటాల శ్రీరామ్ ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ పాలవేరు వీరనాగమ్మ ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు....



## "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి 68 పిటీషన్లు



అనంతపురము, మే 12 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి 68 పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుంచివచ్చినఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లోమాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు

## రీసర్వే జరిగే గ్రామాలలో సంబంధిత ఆర్డీవోలు పర్యవేక్షణ జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి, మే 12 (అనంత ప్రభ)
రీసర్వే జరిగే గ్రామాలలో సంబంధిత ఆర్డీవోలు పర్యవేక్షణ నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత ఆర్డీవోలతో, ఎమ్మార్వోలతో,పిజి ఆర్ఎస్, రీ సర్వే, అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ఓ విజయసారధి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత 32 గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెండో విడత ఏప్రిల్ నెల 23వ తేదీ నుంచి 23 గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టు కింద రీ సర్వే కార్యక్రమం చేపట్టడం జరుగుతూ ఉందని తెలిపారు, రీ సర్వే జరిగే గ్రామాలలో సర్వే పనులు ఎలా జరుగుతున్నాయో సంబంధిత ఆర్డీవోలు పరిశీలించాలని తెలిపారు. రెవెన్యూ మరియు సర్వే బృందం టీంలుగా ఏర్పడి విజయవంతం చేయాలని తెలిపారు. ప్రజల నుండి అందిన సమస్యలను సొంత సమస్యగా భావించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిజి ఆర్ఎస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పిజిఆర్ఎస్ వచ్చిన వినతలను. సంబంధిత ఎమ్మార్వోలుఅర్జీదారుల అర్జీలు పరిష్కరించే టప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఎండార్స్ మెంట్ వెయ్యాలని ఆయన సూచించారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీ ఓపెన్ చేస్తారని పేర్కొన్నారు.



## దరూరి పుల్లయ్య మరణం రాయలసీమకు తీరని లోటు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి

ఉరవకొండ, మే 12 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండల పరిధిలోని చాయపురం గ్రామానికి చెందిన ధరూర్ పుల్లయ్య మరణం రాయలసీమకు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి అన్నారు.నీటి మళ్లింపు తోనే రాయలసీమ సస్యశ్యామలమవుతుందని ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఎన్నో పోరాటాలు సాగించాడని,అలాగే అనంతపురం నగరంలో ఏపీ లైటింగ్స్ పరిశ్రమను స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన నాయకుడిని రెండుసార్లు ఎంపీ గా గెలిచి అనంతపురం పార్లమెంటును ప్రగతి పథంలో నడిపించడంతో పాటు,అనంతపురం జిల్లాను ఎడారి నుండి కాపాడడం కోసం ఎంతో కృషి చేశాడని,
సిద్ధాంతాలు వేరైనా జిల్లా అభివృద్ధి కోసం పార్టీలు పక్కన పెట్టి, కమ్యూనిస్టు పార్టీ యోధుడు వీకే ఆదినారాయణ రెడ్డి తో కలిసి పని చేశారుని ఆ కారణంగా అతని మరణానంతరం" వి.కే ట్రస్ట్" ఏర్పాటు చేయడంతో పాటు అతని పేరు మీదుగా వికే ట్రస్ట్ భవనం నిర్మాణానికి ఎంతో కృషి చేశారు.నేటికీ అతని వారసునిగా అతని కుమారుడు ధరూరు రమేష్ వజ్రకరూరు మండలం చాయాపురం సర్పంచ్ గా ఆ గ్రామాభివృద్ధికి ఎంతో తోడ్పడి,ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాడని, ఉరవకొండ నియోజకవర్గానికి ఎంతో సేవ చేశారని, ధరూరు పుల్లయ్య మరణంతో నీతి,నిజాయితీ,నిబద్ధత కలిగిన ఒక తరం అవతరించిందంటూ ధరూర్ పుల్లయ్యకు మాజీ ఎమ్మెల్యే ఉరవకొండ సమన్వయకర్త వై. విశ్వేశ్వర్ రెడ్డి ప్రగాఢ సంతాపన్ని తెలియజేశారు



AP 4PG 13 05 2025 TUESDAY qxp_Layout 1 13-05-2025 05:37 AM Page 3



# జిల్లాస్థాయి అధికారులు మండల కార్యాలయాలను పరిశీలించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

శింగనమల, మే 12 (అనంత ప్రభ)

గార్లదిన్నె మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ , శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

గార్లదిన్నె మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో గార్లదిన్నె మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని ప్రజల నుంచి 360 అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..

జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గాలలో, మండలాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగా గార్లదిన్నె మండల పరిధిలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఏ మండలాల నుండి ఎక్కువ



ఫిర్యాదులు జిల్లా కేంద్రానికి వస్తున్నాయో అనాలిసిస్ చేయగా అనంతపురం రూరల్, రాప్తాడు,గార్లదిన్నె లో ఎక్కువగా వస్తున్నాయని తెలుసుకొని అందులో భాగంగా ఈ రోజున గార్లదిన్నె నందు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజున దాదాపు 360 మంది అర్జీ దారులు అర్జీలను ఇవ్వడం జరిగిందని

ఈ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ.. ఈరోజు గార్లదిన్నె మండలంలో కలెక్టర్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటుచేయడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎక్కువ సంఖ్యలో ఏ మండలాల నుండి అర్జీలు వస్తున్నాయో గ్రహించి ఆ మండల కేంద్రంలో అధికారులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఇది మంచి పరిణామం అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల ను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం పనిచేస్తున్నదని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితల్లో ప్రజలందరూ బిక్కుబిక్కుమని బ్రతికిన పరిస్థితి అని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామస్థాయి, మండల, నియోజకవర్గ స్థాయిలలో,రెవెన్యూ సదస్సుల నుండి ప్రజా పరిష్కార వేదికలు ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నదని అన్నారు. గతం ప్రభుత్వంలో స్మశానవాటికలు, దేవాదాయ భూములు , పేద ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ భూములను ఆక్రమించుకునే పరిస్థితిని మనం చూసామని, వాటిని రీ ఎంక్వైరీ చేసి జాయింట్ కలెక్టర్ ఆర్డిఓ అధికారులతో పరిశీలించి పేద ప్రజలకు సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని అన్నారు. దాదాపు 360 వరకు అర్జీలు వాటిలో రెవిన్యూ సమస్యలు, నీటి సమస్యలు, అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల పంట నష్టపోయిన రైతుల నుండి, విద్యుత్ సమస్యలపై ఎక్కువగా వచ్చాయని వాటిలో ఇప్పటికిప్పుడు పరిష్కరించే సమస్యలను జిల్లా కలెక్టర్ ద్వారా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అమర జవాన్ అగ్ని వీర్ మూడే మురళి నాయక్ ఘన నివాళి.

ఆపరేషన్ సింధూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర జవాన్ అగ్ని వీర్ మూడే మురళి నాయక్ , కల్లి తాండ, గోరంట్ల మండల్, సత్యసాయి జిల్లా వారి ఆత్మ శాంతి కి వారి గౌరవార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు







# సమ్మర్‌లో ఈ కోల్డ్ కాఫీలతో బరువు తగ్గడం ఖాయం..

కాఫీ.. ఉదయాన్నే ఇది గొంతులో పడనిదే చాలా మందికి చాలా పనులు అవ్వవు. అంతలా దీనికి అడిక్ట్ అయిపోతారు. ఓ రకంగా ఇది స్ట్రెస్ బస్టర్ చాలా మందికి. దీనిని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఏదైనా ఎప్పుడు, ఎలా, ఎంత తీసుకోవాలో అలానే చేయాలి. లేకపోతే రిజల్ట్స్ తేడా కొడతాయి. ఇప్పుడు ఈ సమ్మర్‌లో నార్మల్ కాఫీ కాకుండా, వెయిట్ తగ్గించే వెయిట్ లాస్ గురించి తెలుసుకుందాం.

కోల్డ్ కాఫీ..

ఈ కాఫీని కొద్ది మంది ఇష్టపడతారు. అయితే, సమ్మర్‌లో వేడిని తగ్గించి రిఫ్రెష్‌గా ఫీల్ అయ్యేందుకు కాఫీ లవర్స్ నార్మల్ కాఫీ బదులు దీనికి షిఫ్ట్ అవుతారు. దీనిని తాగడం వల్ల ఓ మైనస్ పాయింట్ ఏంటంటే.. ఇది క్యాలరీలను అమాంతం పెంచుతుంది. అయితే, అలా కాకుండా ఈ రుచిని ఆస్వాదిస్తూనే.. బరువు తగ్గాలంటే కొన్ని స్పెషల్ కాఫీల గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

కోల్డ్ బ్రూయింగ్..

ఈ కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉన్న నీటిలో 20 గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తయారు చేస్తారు. దీనిని ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే మీరు చేయాల్సిదిల్లా 1:12 నిష్పత్తితో రాత్రి నీటిలో కాఫీ గింజలను ఉంచి వాటిని మిక్సీ పట్టండి. దీనిని మీరు ఓ కేజి వరకూ చేసుకుని ఫ్రిజ్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీనిని తీసుకుని కాఫీలా చేసుకుని పాలు లేకుండా. తీపి కోసం షుగర్, బెల్లం పొడి, తేనె వేసుకోవచ్చు. అయితే లేకుండా తాగితే బెటర్. ఒక వేళ తాగలేమనుకుంటే కాస్తా తక్కువ పరిమాణంలో షుగర్ ఆల్టర్నేటివ్స్ వేసి కొద్దిగా నిమ్మరసం వేసుకుని తాగండి. దీని వల్ల బరువు తగ్గుతారు.

దాల్చిన చెక్క కాఫీ..

దాల్చిన చెక్కలో ఎన్నో గుణాలు ఉన్నాయి. అవి బరువుని ఈజీగా తగ్గిస్తాయి. కప్పు బ్లాక్ కాఫీకి ఎస్ప్రెస్సో షాట్, చిటికెడు దాల్చిన చెక్క పొడి కలపండి. దీని వల్ల ఫ్యాట్‌ని కరిగించే కాఫీని తయారు చేసుకోవచ్చు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దాల్చిన చెక్కలోని యాంటీ ఆక్సిడెట్స్ కెఫిన్‌తో కలిసి బరువు తగ్గించడాన్ని స్పీడ్‌గా చేస్తుంది.

ఐస్డ్ కాఫీ..

మీరు ఇంట్లోనే ట్రై చేసే ఈజీ కాఫీల్లో ఇది ఒకటి. ఓ గ్లాస్ తీసుకుని అందులో కొద్దిగా ఐస్, నీరు కలపండి. దీనిలో నురుగు రావడానికి మరోగా గ్లాస్ అటు ఇటు తిప్పండి. చివరగా ఇందులో లో ఫ్యాట్ బాదం మిల్క్, ఏదైనా స్వీటనర్‌ని కొద్దిగా కలిపి ఆస్వాదించడమే.



మిల్క్ ఐస్డ్ లాటే..

ఐస్డ్ లాటే అనేది బెస్ట్ సమ్మర్ ఎస్ప్రెస్సో డ్రింక్. ఇది లో ఫ్యాట్ మిల్క్, స్ట్రాంగ్ ఎస్ప్రెస్సో కాంబినేషన్. ఇది ఐస్, లో ఫ్యాట్ మిల్క్ కాంబినేషన్. ఇందుకోసం మీకు మీరు లో ఫ్యాట్ మిల్క్‌లో కొద్దిగా ఐస్ వేసి దాని పై దానిని రెండు గ్లాసులతో అటు ఇటుగా అంటూ నురగ వచ్చేలా చేయండి. దీనిలో కొద్దిగా ఎస్ప్రెస్సో షాట్స్ వేసుకోవచ్చు. దీనిపై మీరు వెనీలా, కారమెల్, హాజల్ నట్ కూడా వేసుకుని ఆస్వాదించడమే. ఇలా ఇంట్లోనే ఈ కాఫీలను తయారు చేసి హాట్ సమ్మర్‌ని కూల్‌గా మార్చేసుకోండి.

లెమన్ కాఫీ..

ఇప్పుడు కప్పు తాజాగా తయారు చేసిన కాఫీకి కొద్దిగా నిమ్మరసం, దాల్చిన చెక్క పొడి కలపండి. ఈ మూడింటి కాంబినేషన్ మెటబాలిజంని ఇంప్రూవ్ చేసి ట్యాక్సిన్స్ బయటికి పంపించి బరువు తగ్గేలా చేస్తుంది.

# ఇంట్లోనే ఈ వర్కౌట్స్ చేస్తే ఈజీగా బరువు తగ్గుతారు..



వర్కౌట్ చేయడం అంటే జిమ్‌కి వెళ్ళాలి. టైమ్ స్పెండ్ చేయాలి. ఆ టైమ్‌కే వెళ్ళాలని బాధపడతారు కొంతమంది. అలా కాకుండా హాయిగా ఇంట్లోనే మీకు వీలున్న టైమ్‌లో వర్కౌట్ చేస్తే బావుంటుంది. ఫిట్‌నెస్ గోల్ రీచ్ అయినట్లే.. ఇవి చేయడం వల్ల బరువు కూడా తగ్గుతారంటే.. ఎగిరి గంతేయరు. మరి అలాంటి వర్కౌట్స్ ఏంటి? బరువు తగ్గేందుకు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం.

**బరువు తగ్గించే వర్కౌట్స్..**

కొన్ని వర్కౌట్స్ ఇంట్లోనే చేయొచ్చు. వీటి వల్ల బరువు తగ్గుతారు. అందులో స్క్వాట్స్, లంజ్, పుష, పుల్ ఇలా చాలా ఉన్నాయి. ఇందులో చాలా వరకూ కూడా ఎలాంటి ఎక్విప్‌మెంట్స్ లేకుండానే చేయొచ్చు. వీటితో బరువు తగ్గొచ్చు. వీటితో పాటు కొద్దిగా వాకింగ్. గార్డెనింగ్, పోషకాహారం తినడం వంటివి చేయడం వల్ల త్వరగా తగ్గుతారు.

**స్క్వాట్స్..**

స్క్వాట్స్ చేయడం వల్ల కాళ్ళు, తొడ భాగంలోని కొవ్వు తగ్గుతుంది. తుంటి, మోకాళ్ళను ఒకేసారి కిందకి వంచడం ద్వారా చాలా వరకూ కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇందులోనూ క్వాడ్రిస్ప్స్, హామ్ స్ట్రింగ్స్, గ్లుట్స్, అడిక్టర్స్, కోర్ అనే వేరియేషన్స్ ఉంటాయి. కిందకి బాడీని వంచి నిలబడడం వల్ల పొజిషన్ మెరుగ్గా మారి మంచి రిజల్ట్ ఉంటుంది.

**హింగ్..**

కల్ట్.ఫిట్ ఫిట్‌నెస్ ట్రైనర్ స్ఫూర్తి ప్రకారం.. ఈ వర్కౌట్

# పసుపుతో ఇలా చేస్తే నల్లని పెదాలు ఎర్రగా మారతాయి..



వారానికి ఒకటి, రెండు సార్లు ఫిజికల్ ఎక్స్‌ఫోలియేటర్ వాడడం.
రోజు బయటికి వెళ్ళే ముందు మీ పెదాలపై సన్‌స్క్రీన్ రాయడం.
పొగత్రాగే అలవాటు ఉంటే దానిని దూరం చేసుకోవాలి. దీని వల్ల పెదాలు నల్లగా మారతాయి.
అదే విధంగా, పెదాలను కొరకడం, నొక్కడం వంటివి చేయొద్దు. దీని వల్ల హైపర్ పిగ్మంటేషన్ వంటి సమస్య వస్తుంది.

**ఇంటి చిట్కాలు..**

అలానే పిగ్మంటెడ్ లిప్స్ సమస్యకి ఇంటి చిట్కాలు కూడా చెక్ పెడతాయి. అందుకోసం.. రాత్రి పడుకునే ముందు నిమ్మకాయని కట్ చేసి జ్యూస్‌ని పెదాలనపై నిదానంగా అప్లై చేయండి. మరుసటి రోజు ఉదయం, మీ పెదాలను చల్లని నీటితో కడగాలి. దీనిని రెగ్యులర్‌గా చేస్తే 30 రోజుల్లో సమస్య తగ్గుతుంది.

నిమ్మతో పాటు చక్కెర..



అదే విధంగా నిమ్మచెక్కని చక్కెరలో అది కొద్ది మీ పెదాలను స్క్రబ్ చేయండి. కాసేపటి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి.

నిమ్మలోని బ్లీచింగ్ ఏజెంట్ నలుపుదనాన్ని దూరం చేస్తుంది. దీని వల్ల పెదాలు చక్కగా కనిపిస్తాయి. అయితే చక్కెర గరుకుదనం పెదాలకి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. గట్టిగా రుద్దకూడదని గుర్తుపెట్టుకోండి.

గ్లిజరిన్‌తో..




అదే విధంగా.. ఒకటిన్నర టీ స్పూన్ తేనె, 1 టీ స్పూన్ తేనె, 1 టీ స్పూన్ గ్లిజరిన్ మూడింటిని బాగా కలిపి పెదాలపై రుద్ది.. మరుసటి రోజు మీ పెదాలను నీటితో క్లీన్ చేయండి.

పసుపు..

పసుపు కూడా నల్లని పెద్దాలను ఎర్రగా మారేలా చేస్తుంది. ఇందుకోసం..

2 స్పూన్ పాలు..పసుపు..

# తండేల్ తర్వాత భారీగా పెరిగిన సాయిపల్లవి ఆస్తులు..

భారతీయ చిత్ర పరిశ్రమలో ఎందరో హీరోయిన్లు వచ్చారు, వెళ్లారు .. కానీ కొందరు మాత్రమే ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఇలాంటి వారిలో లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి కూడా ఒకరు. ఎక్స్‌పోజింగ్, గ్లామర్ షోకు దూరంగా నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లో నటిస్తూ దూసుకెళ్తున్నారు సాయిపల్లవి. ఆమె ఓ సినిమా చేసిందంటే ఖచ్చితంగా అందులో ఏదో ఒక విషయం ఉంటుందని ప్రేక్షకులు అనుకునే స్థాయికి సాయిపల్లవి చేరుకున్నారు. ఈరోజు సాయిపల్లవి పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఆమె గురించి ఆసక్తికర విషయాలు మీకోసం?



9 మే 1992న తమిళనాడులోని కోటగిరిలో జన్మించారు సాయిపల్లవి. ఆమె పూర్తి పేరు సాయిపల్లవి సెంథామరై కణ్ణన్. స్వతహాగా డాక్టర్ కాబోయే యాక్టర్ అయ్యామని చాలా మంది నటీనటులు చెబుతుంటారు. కానీ డాక్టర్ చదివిన తర్వాత యాక్టర్ అయిన అతికొద్దిమంది నటీనటుల్లో సాయిపల్లవి కూడా ఒకరు. జార్జియాలోని టిసి స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదివారు పల్లవి. డ్యాన్స్ అంటే ఎంతో ఇష్టపడే సాయిపల్లవి తొలుత విజయ్ టీవీలో ఓ డ్యాన్స్ షోలో పార్టిసిపేట్ చేశారు. ఆ తర్వాత 2009లో ఈటీవీలో ప్రసారమైన పాపులర్ డ్యాన్స్ ఢీ అల్టిమేట్ డ్యాన్స్ షో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూరి మాన్, ధామ్ ధూమ్ అనే సినిమాల్లో చిన్న పాత్రల్లో మెరిశారు.

ప్రేమమ్‌తో హీరోయిన్‌గా ఎంట్రీ 2015లో మలయాళంలో వచ్చిన ప్రేమమ్‌తో సాయిపల్లవి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమాకు స్వయంగా కొరియోగ్రాఫర్‌గానూ ఆమె వ్యవహరించారు. ఫిదా సినిమాలో భానుమతిగా తెలుగువారిని పలకరించిన సాయిపల్లవి నాటి నుంచి కుర్రాళ్లకు ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయారు. ఆ వెంటనే మిడిల్ క్లాస్ అబ్బాయి, పడిపడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం, తండేల్ సినిమాలలో నటించారు. గ్లామర్ షోకు, స్కిన్ షోకు దూరంగా ఉండే సాయిపల్లవి కోట్ల రూపాయల రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ ప్రాజెక్ట్స్ చేయరు.

డ్యాన్సర్ టూ లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి వివాదాలకు దూరం.. తన పనేంటో తాను చూసుకుని వెళ్లిపోతుంది. ఒకప్పుడు డ్యాన్స్ షో మధ్యలోనే ఎలిమినేట్ అయి ఇప్పుడు లేడీ పవర్‌స్టార్‌గా ఎదిగిన సాయిపల్లవి జీవితం ఎందరికో ఆదర్శం. ఐశ్వర్యరాయ్, మాధురి దీక్షిత్ అంటే ఆమెకు ఎంతో ఇష్టం. నటి, డ్యాన్సర్ కావడం వెనుక తనకు వారిద్దరే ఆదర్శమని సాయిపల్లవి పలు సందర్భాల్లో తెలిపారు కూడా. అందరు హీరోయిన్స్ మాదిరిగా వాణిజ్య ప్రకటనల్లో నటించి కోట్ల రూపాయలు సంపాదించాలని ఆమె అస్సలు అనుకోదు.

కోట్లు ఆఫర్ చేసినా నో బ్రాండ్ అండార్స్‌మెంట్స్ విషయంలోనూ ఆమె చాలా పక్కాగా ఉంటారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనల్లో తాను నటించనని చాలా హుందాగా తెలిపారు సాయిపల్లవి. తండేల్‌తో ఈ ఏడాది ఘన విజయం అందుకున్న సాయిపల్లవి రీసెంట్‌గా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ఏక్‌దీన్‌తో పాటు ఏకంగా రణబీర్ కపూర్ సం-సన రామాయణ సినిమాలో సీత క్యారెక్టర్ దక్కించుకుంది. ఈ సినిమాలతో నార్త్ ఆడియన్స్‌ను కూడా ఆమె ఫిదా చేసే అవకాశం లేకపోలేదు. ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు పదేళ్లు కావొస్తుండగా భారతదేశంలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే నటీమణుల్లో సాయిపల్లవి కూడా ఒకరు.

సినిమాకు రూ.8 కోట్ల రెమ్యునరేషన్ అమరన్ సినిమాకు రూ.5 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్న సాయిపల్లవి ఆ సినిమా తర్వాత నుంచి తన పారితోషికాన్ని రూ.8 నుంచి రూ.10 కోట్ల మధ్యలో ఫిక్స్ చేసినట్లు టాక్. రామాయణ కోసం ఆమె భారీ మొత్తం ఛార్జ్ చేస్తున్నట్లు ఫిలింనగర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సాయిపల్లవి ఆస్తుల విలువ రూ.50 కోట్ల వరకు ఉంటుందని సోషల్ మీడియా టాక్. తన సహజ నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న సాయిపల్లవి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరుకుంటోంది ఫిల్మీబీట్.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# కలియుగం 2064 మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ప్రపంచ యుద్ధం తర్వాత సంపన్న వర్గం రెసిడెంట్స్ అనే ప్రాంతాన్ని నిర్మించుకొంటారు. ఇక ఆకలికి అలమటించే పేదవాళ్లంతా లిబరేటర్స్‌గా ఓ రకమైన బానిసలుగా బతుకుతుంటారు. ఈ పరిస్థితుల్లో లిబరేటర్స్‌కు చెందిన భూమి (శ్రద్ధా శ్రీనాథ్), మరో వ్యక్తి (కిషోర్) రెసిడెంట్స్ వర్గానికి చెందిన థామస్ (ఇనియన్ సుబ్రమణి) చేతిలో బందీలుగా మారిపోతారు

రెసిడెంట్స్ అనే వర్గాన్ని ఎందుకు క్రియేట్ చేశారు? అలాగే లిబరేటర్స్‌ను ఎందుకు బందీలుగా మార్చారు? భూమిని థామస్ బంధించింది ఎందుకు? పేద వాళ్లను బందీగా చేసిన థామస్ టార్గెట్ ఏమిటి? భూమి, కిషోర్ ఎలాంటి వివక్షను అనుభవించారు? అసలు రతి ఎవరు? 2064 సంవత్సరంలో జరిగే సంఘటనలకు కల్కికి ఉన్న సంబంధం ఏమిటి? కల్కి వచ్చి రెసిడెంట్స్‌ను శిక్షించాడా? లిబరేటర్స్‌కు ఎలాంటి స్వేచ్ఛను భూమి కల్పించింది? అనే ప్రశ్నలకు సమాధానమే కలియుగమ్ 2064 సినిమా కథ. ప్రపంచ యుద్ధం తర్వాత ఆహారం కరువై, నీటి ఎద్దటి ఏర్పడితే ఏం జరుగుతుందనే ఆసక్తికరమైన పాయింట్‌తో ఓ యాక్షన్, థ్రిల్లర్‌ను ప్రమోద్ సుందర్ ఆసక్తికరంగా తెరకెక్కించారు. ఇప్పటి వరకు ఏ సినిమాలోను టచ్ చేయని పాయింట్‌ను తీసుకొని ప్రేక్షకుడికి కొత్త అనుభూతిని పంచే ప్రయత్నం అందించాలనే తపన దర్శకుడిలో కనిపించింది. కానీ, కథ, కథనం, పాత్రల డిజైన్‌ను ఇంకా అర్ధవంతంగా చేసి ఉంటే.. డెఫినెట్‌గా ఫీల్ గుడ్ థ్రిల్లర్ అయి ఉండేదనిపిస్తుంది. బాగా బతుకాలనుకొనే వారు సాధారణ ప్రజలను బానిసలుగా చేసుకోవాలనుకొంటారనే పాయింట్‌ను తెర మీద ఆసక్తికరంగా చూపించాడు. భీకర యుద్ధాల తర్వాత సాధారణ ప్రజలకు సంబంధించిన ఆహార భద్రతపై ఆలోచింప చేసే విధంగా సినిమాను రూపొందించారు.

విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకొనే శ్రద్ధా శ్రీనాథ్ మరోసారి బరువైన, భావోద్వేగంతో కూడిన పాత్రతో ఆకట్టుకొన్నారు. సినిమాలోని ప్రధాన సన్నివేశాలను ఆమె తన పెర్ఫార్మెన్స్ ద్వారా ఎలివేట్ చేసిన విధానం బాగుంది. కిషోర్, ఇనియన్ సుబ్రమణి ఇప్పటి వరకు తెర మీద కనిపించని పాత్రల్లో నటించడమే కాకుండా మెప్పించారు. ఈ పాత్రల డెప్త్ ఇంకా ఉండి ఉంటే.. కల్కి జోనర్‌లో బెటర్‌గా ఉండేదనిపిస్తుంది. ఇతర పాత్రల్లో నటించిన వారంతా పర్వాలేదనిపించారు. టెక్నికల్ విషయాలకు వస్తే.. ఈ సినిమాకు సినిమాటోగ్రఫి, మ్యూజిక్, ఆర్ట్ విభాగాల పనితీరు హైలెట్. డిఫరెంట్ టోన్‌తో సన్నివేశాలను కే రామ్ చరణ్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా కోసం వాడిన లైటింగ్, కలర్ ప్యాటర్న్ సీన్లను మరింత రిచ్‌గా కనిపించేలా చేసింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పలు సన్నివేశాలను ఎలివేట్ చేయడమే కాకుండా ఓ మూడ్‌ను క్రియేట్ చేసింది. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్. అలాగే నిర్మాతలు కేఎస్ రామకృష్ణ, కే రామ్ చరణ్ అనుసరించిన నిర్మాణ విలువలు సినిమాపై వారికి ఉండే అభిరుచి, తపన కనిపించింది. ప్రొడక్షన్ వాల్యూస్ హై రేంజ్‌లో ఉన్నాయి. యుద్దాల వల్ల ఆహార, నీటి కొరత ఏర్పడితే.. మానవుడు ఎలాంటి భరి తెగింపుకు దిగుతాడు. వారి ఆహారం ఏమౌ ఉంటుందనే విషయాన్ని భవిష్యత్‌లోకి వెళ్లి తన విజన్‌ను దర్శకుడు ప్రమోద్ ఆవిష్కరించిన తీరు ఆలోచింప చేస్తుంది. అలాగే కల్కి సినిమా రేంజ్‌లో ఆ సినిమా కంటే ముందే ఇలాంటి పాయింట్‌ను ఆయన ఆలోచించడం ఆయన టాలెంట్‌కు నిదర్శనంగా నిలిచింది. అయితే కథ, కథనాలపై మరింత కసరత్తు చేయకపోవడం ఈ సినిమాకు మైనస్ పాయింట్‌గా కనిపిస్తుంది. కల్కి తరహా జోనర్ సినిమాలను ఇష్టపడే వారికి డెఫినెట్‌గా ఈ సినిమా నచ్చుతుంది. శ్రద్ధా శ్రీనాథ్, ఇనియన్, కిషోర్ పెర్ఫార్మెన్స్ కొత్త అనుభూతిని క్రియేట్ చేస్తుంది. కొత్తదనం కోసం తపించే ప్రేక్షకులకు సినిమాలోని సన్నివేశాలు, కథ డెఫినెట్‌గా ఓ థ్రిల్‌ను అందిస్తాయి. ఈ సినిమాను థియేటర్‌లోనే చూడండి..

లు అనుకోదు.







PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com